భాషకు గిడుగు..

మదనపల్లెలో నృత్యం చేస్తున్న చిన్నారులు

ప్రతి చిన్నారి ఆటల్లో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను, అమ్మ భాష పరిరక్షణలో గిడుగు రామమూర్తి పంతులును ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు సూచించారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాలు జిల్లావ్యాప్తంగా వేడుకగా జరిగాయి. పలుచోట్ల ధ్యాన్‌చంద్, గిడుగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులు తెలుగు కవులు, భరతమాత వేషధారణతో ఆకట్టుకున్నారు. అమ్మభాష ఔన్నత్యాన్ని చాటుతూ నృత్యాలు, నాటకాలు వేశారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మదనపల్లెలో తెలుగు తల్లికి ప్రణమిల్లుతూ నృత్యం చేస్తున్న చిన్నారులు, ఖోఖోలో ప్రథమ స్థానంలో నిలిచిన ఆనందంలో ఉన్న చిత్తూరు జిల్లా బాలికల జట్టును చిత్రాల్లో చూడవచ్చు. - **న్యూస్‌టుడే, మదనపల్లె విద్య, తిరుపతి**

ఆటకు గొడుగు..

గండాల ఘాట్లు.. గట్టెక్కేందుకు ఫీట్లు

పాముల్లా మెలికెలు..
ఎత్తూ పల్లాలతో దారులు..
మలుపులు.. మృత్యు పిలుపులు..
లోయలంచున నెత్తుటి మరకలు..
కొండల నడుమ..
బండల మాటున ప్రయాణం
పట్టుతప్పితే ప్రాణాలే పణం
పాలకుల కళ్లకి గంతలు..
ప్రమాద చితి మంటలు!
నిర్లక్ష్యానికి ఇంకెన్ని బలులు?
కదిలేదెప్పుడు అధికార శిలారథాలు
ఇవి మన ఘాట్ రోడ్లు..
దాటితే గండం గట్టెక్కినట్లే..

- దడ పుట్టిస్తున్న పాత వాహనాలు
- భారీ సరకు.. ప్రాణాలతో చెలగాటం
- రోజూ వెంటాడుతున్న ప్రమాదాలు

ఈనాడు డిజిటల్, తిరుపతి; న్యూస్‌టుడే, రాయచోటి, రామాపురం: పచ్చని కొండల నడుమ రాకాసి మలుపులు నెత్తురు తాగుతున్నాయి. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత వెరసి రాయలసీమలోని ప్రధాన ఘాట్ రోడ్లు మృత్యుకుహరాలుగా మారాయి. పది టన్నులు మోయాల్సిన చోట వంద, 120 టన్నుల భారాన్ని వేసుకుని దూసుకొస్తున్న భారీ లారీలు.. సామాన్యుల పాలిట యమపాశాలవుతున్నాయి. కడప-రాయచోటి మధ్య ఉన్న గువ్వల చెరువు (కోవూరు చెరువు) ఘాట్, మదనపల్లె నుంచి ఉత్తరాదికి వెళ్లే పాకలపాడు మార్గం, అనంతపురం-తిరుపతిని కలిపే భాకరాపేట ఘాట్ రోడ్లు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారాయి. కాగితాలకే పరిమితమైన సొరంగ మార్గాలు, నామమాత్రపు తనిఖీలతో బ్రేకులు ఫెయిలై వాహనాలు లోయల్లోకి, ఎదురుగా వచ్చే అమాయక శకటాల మీదికి దూసుకెళ్తున్నాయి. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో కలవాల్సిందే. ఇంకెన్ని ప్రాణాలు బలైతే ప్రభుత్వాల్లో చలనం వస్తుంది? ఘాట్ రోడ్లపై ఈ నెత్తుటి మరకలు ఇంకెన్నాళ్లు? అని చోదకులు ప్రశ్నిస్తున్నారు.


గువ్వలచెరువు ఘాట్‌పై తరచూ ప్రమాదాలు జరుగుతున్న మలుపు

గువ్వల చెరువు.. దాటేది బరువు

కర్నూలు-రాణిపేట జాతీయ రహదారిలోని రాయచోటి-కడప మధ్య ఉన్న గువ్వల చెరువు వద్ద ఘాట్ రోడ్డు సుమారు 10 కిలోమీటర్ల మేర విస్తరించింది. చెన్నై, బెంగళూరు, కోయంబత్తూరు లాంటి ప్రధాన నగరాలకు లోడు వాహనాలన్నీ ఈ మార్గం గుండానే వెళ్తుంటాయి. కడప నుంచి వస్తున్నప్పుడు ఎదురయ్యే 'నాలుగో మలుపు' అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ భారీ వాహనాలు మలుపు తిరగలేక నేరుగా లోయలోకి పడిపోతున్నాయి. ఈ ఒక్క మలుపు వద్దే ఏటా జరుగుతున్న ప్రమాదాల్లో 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 'సొరంగ మార్గం' ప్రతిపాదనను వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం సొరంగ మార్గ నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా, వార్షిక ప్రణాళికలో రూ.920 కోట్లు కేటాయించారు. ఏడాది గడుస్తున్నా.. పనులు మాత్రం ఇంకా టెండర్ దశకు చేరుకోలేదు.

భాకరాపేట వద్ద డేంజర్ బెల్స్

తిరుపతి-అనంతపురం జాతీయ రహదారిలో రంగంపేట నుంచి భాకరాపేట వరకు 15 కిలోమీటర్ల మార్గం ఉండగా, ఇందులో 8 కిలోమీటర్లు పూర్తి ఘాట్ సెక్షన్. ఈ మార్గంలో రోజూ 4 వేల నుంచి 5 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇక్కడ ప్రధానంగా నాలుగు ప్రాంతాలు అత్యంత ప్రమాదకరంగా మారాయి. వేగ నియంత్రణ లేకపోవడం, కొత్త డ్రైవర్లకు అవగాహన లేకపోవడంతో ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ 15 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇటీవల ఓ లారీ లోయలో పడిపోయిన ఘటనలో మహారాష్ట్రకు చెందిన డ్రైవర్ ప్రాణాలు కోల్పోయాడు. ఇక్కడ తనిఖీ కేంద్రాలు లేకపోవడం గమనార్హం.

పాకలపాడు మీదుగా ఓవర్‌లోడ్ శకటాలు

మదనపల్లె నుంచి రోజూ సుమారు 150 నుంచి 180 టమాట లారీలు పాకలపాడు మీదుగా ఉత్తరాదికి వెళ్తుంటాయి. వీటికి తోడు తమిళనాడు, కర్ణాటకకు వెళ్లే భారీ వాహనాలు, ముఖ్యంగా సిమెంటు కంపెనీల లారీలు 120 నుంచి 140 టన్నుల బరువుతో రాత్రికి రాత్రే ఈ ఘాట్ రోడ్లపైకి వస్తున్నాయి. ఇంతటి భారీ బరువుతో వెళ్లే లారీలకు బ్రేక్ ఫెయిల్ అయితే డ్రైవర్లు అదుపు చేయలేని పరిస్థితి. నేరుగా వెళ్లి ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టడమో లేదా లోయలో పడిపోవడమో జరుగుతోంది.

భాకరాపేట ఘాట్‌లో లోయలోకి దూసుకెళ్లిన లారీ

పూజలు అందుకుంటున్న ఎద్దుల విగ్రహాలు

బసవా.. నిను మరవ!

వ్యవసాయంలో అన్నదాతకు కొండంత అండ ఎద్దులు.. రైతుల ఆర్థిక ఉన్నతికి తోడ్పడే ఆ మూగజీవాలతో ప్రేమ ఆప్యాయతలను పెనవేసుకున్న ఓ రైతు వాటికి విగ్రహాలు కట్టించి పూజిస్తున్నారు. రామసముద్రం మండలం నరసాపురంలో పెద్దప్పయ్య అనే రైతు ఇంట్లో జన్మించిన ఎద్దులతో వ్యవసాయం అభివృద్ధి చెందింది. వాటితో ఆ కుటుంబానికి 30 ఏళ్ల అనుబంధం ఏర్పడింది. వృద్ధాప్య దశలో అవి మృతి చెందాయి. వాటిపై ఉన్న ప్రేమకు చిహ్నంగా ఎద్దుల ప్రతిరూపాలను తన పొలంలోనే విగ్రహాల రూపంలో ఉంచి ఆలయాన్ని సైతం నిర్మించి రోజూ పూజలు చేస్తున్నారు. ఆ రైతు మరణించినా కుటుంబ సభ్యులకు మాత్రం ఎద్దులపై ప్రేమ కొనసాగుతోంది. శ్రావణ మాసంలోని మూడో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని సైతం చేపడుతున్నారు.
- న్యూస్‌టుడే, రామసముద్రం

దొంగలు కలుగులోకి.. దుంగలు వెలుగులోకి!

- ఎర్ర చందనంపై తగ్గిన నిఘా
- అక్రమ రవాణా మళ్లీ మొదటికి

పుట్టలు పగులుతున్నాయి.. ఎర్రదుంగలు బిలబిలమంటూ బయటకు వస్తున్నాయి.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అక్రమ రవాణాను పట్టించుకోకుండా వదిలేయడంతో స్మగ్లర్ల పంట పండింది. ముఖ్యంగా సరిహద్దు చెక్‌పోస్టులను మూత వేయడంతో యథేచ్ఛగా శేషాచలంలో సంచరిస్తూ ఎర్ర చందనం అక్రమ రవాణాను కొనసాగించారు. దుంగలు నేలమాళిగల్లోకి చేరాయి. ప్రభుత్వం మారడంతో అడవుల్లో స్మగ్లింగ్ ఆగినా అక్రమ రవాణా మాత్రం యథేచ్ఛగా సాగుతోంది. దొంగలు తరలించిన దుంగలు ఒక్కో ప్రాంతంలో వెలుగులోకి వస్తున్నాయి. **- న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు**

లక్కిరెడ్డిపల్లె పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, నిందితులు

● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా అక్రమార్కులకు కరెన్సీ వర్షం కురిపించే నిధి. రాయచోటి, పీలేరు, రైల్వేకోడూరు, రాజంపేట సమీప ప్రాంతాల్లో ఎర్ర చందనం ఎక్కువగా విస్తరించింది. ఇక్కడి నుంచి ఎర్రచందనాన్ని కర్ణాటక రాష్ట్రంలో డెన్‌గా మారిన కటిగెనహళ్లికి, తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై శివారు ప్రాంతాలకు తరలించే వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అడవిలో చెట్లు నరకడం తగ్గినా, దొంగలు దాచిన దుంగలు బయటకు వెళ్లకుండా కట్టడి చేయడంలో మాత్రం విఫలమవుతున్నారు. దీంతో స్మగ్లర్లు కలుగులోకి వెళ్లినా వారికి సహకరించిన దొంగలు మాత్రం భూగర్భంలో దాచిన దుంగలను అక్రమంగా బయటకు తీసి ఇదే అదనుగా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు.

నిఘా

పీలేరు మీదుగా చెన్నైకి

తమిళనాడుకు రవాణా అయ్యే సింహభాగం ఎర్రచందనం పీలేరు, మదనపల్లె మీదుగా తరలుతోంది. గత ప్రభుత్వ హయాంలో నిఘా అంతంత మాత్రంగా ఉండటంతో భారీగా దాచిన ఎర్రచందనం దుంగలను గుట్టుగా తరలించేందుకు కొన్ని కొన్నిగా బయటకు తీస్తున్నారు. వాటిలో కొన్ని ఇటీవల పోలీసులకు పట్టుబడటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దుంగలు పట్టుబడు తున్నా ప్రధాన దొంగలను పట్టుకోవడంలో పోలీసులు విఫలం అవుతున్నారు.

చెక్‌పోస్టులు లేక యథేచ్ఛగా రవాణా

జిల్లా సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టులను వైకాపా హయాంలో పట్టించుకోలేదు. అక్కడి సిబ్బందిని తొలగించారు. నేటికీ వాటిని పునరుద్ధరించకపోవడంతో అక్రమ రవాణా పెచ్చుమీరుతోంది. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుల్లోని బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మదనపల్లె, రామసముద్రం మండలాల్లో చెక్‌పోస్టులు ఉన్నాయి. వీటిలో మదనపల్లె మినహా అన్ని చెక్‌పోస్టులు మూతపడ్డాయి. అక్రమార్కులకు ఇదే రాచమార్గంగా మారింది. ఇదే అదనుగా ఎర్రచందనాన్ని గుట్టుగా తరలిస్తున్నారు.

ఇటీవలి ఉదంతాలు.. శేషాచలం అటవీప్రాంతం నుంచి పీలేరు - యల్లమంద, పులిచెర్ల మీదుగా ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుండగా అటవీశాఖ అధికారులు తనిఖీల్లో వాహనంతో సహా పది దుంగలు పట్టుకున్నారు. వీటిని తరలిస్తున్న తమిళనాడు రాష్ట్రం సేలం ప్రాంతానికి చెందిన ఎర్ర స్మగ్లర్ ఇలయరాజాను అరెస్టు చేశారు. ● చిత్తూరు జిల్లా పెనుమూరు గ్రామానికి చెందిన దేవర్ల దయా, లక్కిరెడ్డిపల్లెకు చెందిన రామాంజనేయులు, రాజశేఖర్, లోకేశ్వర్, నాగార్జున కారులో ఎర్రచందనం తరలిస్తుండగా చెంచర్లపల్లె గ్రామం వద్ద లక్కిరెడ్డిపల్లె పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. సుండుపల్లి, కేవీపల్లి, కలకడ, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి ప్రాంతాల్లోని పలుచోట్ల తోటలు, గోదాముల్లో దుంగలున్నట్లు సమాచారం.

సంవత్సరం	నమోదైన కేసులు	పట్టుబడిన దుంగలు	అరెస్టయిన నిందితులు	సీజ్ చేసిన వాహనాలు
2024	07	83	25	08
2025	04	236	20	04
2026	01	06	05	01

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కన్వీనర్ నారాయణ శనివారం తెలిపారు. ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన దరఖాస్తులను అదేరోజున పరిశీలన చేయించుకున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. జత ఫొటోలతో విద్యార్హత ధ్రువ పత్రాలు వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

ఎస్పీ ధీరజ్‌ను సన్మానిస్తున్న కోర్టు కానిస్టేబుళ్లు

నిందితులకు శిక్ష పడేలా చర్యలు: ఎస్పీ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: నేరం చేసిన వారెవరైనా వారికి కఠిన శిక్ష పడేలా కోర్టుకు అవసరమైన ఆధారాలు అందించాలని న్యాయస్థానాల్లో విధులు నిర్వహించే సిబ్బందిని ఎస్పీ ధీరజ్ ఆదేశించారు. శనివారం ఆయన కోర్టు లైజన్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోక్సో కేసులతో పాటు తీవ్రమైన ఘటనల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా భరోసా కల్పించాలన్నారు. పెండింగ్ వారెంట్లు తక్షణమే అమలు చేయాలని స్పష్టం చేశారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ఏర్పాటు చేసిన సీఎంఎస్ యాప్‌కు జాతీయ స్థాయి అవార్డు రావడం సమష్టి కృషి ఫలితమేనన్నారు. ఈ యాప్‌ను వందశాతం వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీని సీఎంఎస్ సీఐ ప్రసాద్‌బాబు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

MAGNA SALES AND TECHNOLOGIES
(LEADING DISTRIBUTOR OF INDUSTRIAL MAINTENANCE PRODUCTS & BEARINGS)
URGENTLY REQUIRES
❖ACCOUNTS EXECUTIVE (2 No's - Tada / Sri City / Gummudipoondi)
❖DELIVERY EXECUTIVE (Tada, Nellore)
❖SALES COORDINATOR (2 No's - Tada / Sri City)
❖SALES ENGINEER (4 No's - Nellore, Tirupati, Kadapa, Sullurupeta)
Nr. TMC Hotel, Pudi Village, Tada Mandal, Tirupathi Dist, AP-524401
Email CV: careers@groupmagna.net
CALL HR: 9618156333

మేం కడుతూ ఉంటాం.. మీరు పడుతూ వెళ్లండి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రగతి పనులు ప్రజలకు కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. అభివృద్ధి కావాల్సిందే అయితే నెలల తరబడి పనులు సా....గుతూ ఉంటే సౌకర్యం దేవుడెరుగు అవస్థలే ఎక్కువవుతున్నాయి. ప్రధానంగా వాహన చోదకుల ఇబ్బంది వర్ణనాతీతంగా మారుతోంది. ఆర్టీసీ బస్టాండుకు వెళ్లాలంటే కిలోమీటర్లు చుట్టేసుకొని వెళ్లాల్సి వస్తోంది. ఇదే అలుసుగా ప్రయాణికుల నుంచి ఆటోవాలాలు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కదిరి రోడ్డులో రూ.1.35 కోట్ల అంచనాతో కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. పనులు ప్రారంభించి ఏడాది కావస్తోంది. ఈ రోడ్డులో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. మట్టి వ్యర్థాలు రోడ్డుపైకి పడటంతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఏవీనాయుడు కాలనీ, ప్రశాంత్‌నగర్‌లకు వెళ్లే ప్రధాన రహదారులు మూతపడ్డాయి. మదనపల్లె నుంచి కదిరి వైపు వెళ్లే వారు, అక్కడి నుంచి వాహనాల్లో వచ్చే వారు ఎన్టీఆర్ కూడలిలో దిగి కృష్ణానగర్ మీదుగా ప్రశాంత్‌నగర్‌కు వెళ్లాల్సి వస్తోంది.

ప్రధాన రహదారి నుంచి ప్రశాంత్‌నగర్‌కు వెళ్లే దారిని మూసేశారిలా..

● పట్టణంలోని ప్రధాన వాణిజ్య కేంద్రం సీటీఎం రోడ్డు నిర్మాణ పనులు రూ.2 కోట్ల అంచనాతో ప్రారంభించారు. యంత్రాల ద్వారా రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించారు. పనులు జరుగుతున్నందున ఆ రోడ్డును పూర్తిగా మూసేశారు. పనులు పూర్తి కావడానికి కనీసం 6 నెలలు సమయం పట్టే అవకాశం ఉంది. ప్రజలు ఆర్టీసీ బస్టాండుకు వెళ్లాలంటే సీటీఎం రోడ్డు మీదుగా వెళ్లాలి. రోడ్డు మూసి వేయడంతో వాహనాలను బర్మావీధి నుంచి వెళ్తున్నాయి. ఈ వీధి చాలా ఇరుగ్గా ఉండటంతో వచ్చిపోయే వాహనాలతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. సోమవారం అయితే ట్రాఫిక్ మరింత రద్దీగా ఉంటోంది. కొంతమంది వారపు సంత మీదుగా ఆర్టీసీ బస్టాండుకు వెళుతున్నారు. ఇలా వెళ్లడం వల్ల రెండు కిలోమీటర్లు దూరం పెరుగుతోంది. మదనపల్లె పట్టణంలోని ఆటో డ్రైవర్లు సాధారణంగా రూ.50 తీసుకునే వారు.. దూరం పెరగడంతో రూ.70 వరకు వసూలు చేస్తున్నారు. అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లలో వేచి ఉన్నారు. వీరికి 10 గంటల్లో, రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. శ్రీవారిని శుక్రవారం 71,803 మంది భక్తులు దర్శించుకున్నారు.

నర్సింగ్ శిక్షణకు ఆహ్వానం

తిరుపతి, న్యూస్‌టుడే: స్విమ్స్‌లో నర్సింగ్ అప్రెంటీస్ శిక్షణ నిమిత్తం బీఎస్సీ నర్సింగ్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంచాలకులు డాక్టర్ గుడారు జగదీష్ తెలిపారు. నేషనల్ అప్రెంటీస్ షిప్ ట్రైనింగ్ స్కీమ్(ఎన్ఏటీఎస్) కింద వంద మందికి నర్సింగ్ అప్రెంటీస్ శిక్షణ ఏడాది పాటు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ నెల 30 నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తులు ఉంటాయని.. సెప్టెంబరు 15వ తేదీలోపు నేరుగా అందజేయాలన్నారు.

ఈ దిష్టిబొమ్మ.. రూ.36 లక్షలమ్మా!

కలికిరి-2 సచివాలయ భవన సముదాయాన్ని రూ.36 లక్షలతో నిర్మించారు. రెండేళ్లు అవుతున్నా ప్రారంభానికి నోచుకోలేదు. మండల పరిషత్తు కార్యాలయ దుకాణ సముదాయం పైభాగంలో ఉన్న చాలీచాలనీ భవనంలో ఉద్యోగులు ఇబ్బందికరంగా సేవలు అందిస్తున్నారు. సచివాలయ నూతన భవన సముదాయం పూర్తయి ఏడాది కావస్తున్నా ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు. దిష్టిబొమ్మలా మార్చారు. సచివాలయ కేంద్రాన్ని ప్రారంభించి సేవలు మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కలికిరి**

జయహో బీసీ.. వారిదే గెలుపు రాశి

- 9.09 లక్షల ఓటర్లలో 54.16 శాతం
- ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

ఈనాడు, అన్నమయ్య: జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు శుక్రవారం విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 9,09,605 మంది ఓటర్లు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సామాజికవర్గాల వారీగా పరిశీలిస్తే బీసీ ఓటర్లు అత్యధికంగా ఉండటం విశేషం. మొత్తం ఓటర్లలో 54.16 శాతం మంది బీసీలే ఉండగా.. ఎస్సీ ఓటర్లు 12.55 శాతం, ఎస్టీలు 3.24 శాతం, ఇతరులు 30.05 శాతంగా ఉన్నారు. జిల్లాలో మొత్తం 4,92,695 మంది బీసీ ఓటర్లు ఉన్నారు. అంటే ప్రతి 100 మంది ఓటర్లలో సగానికి పైగా బీసీలే. ఎన్నికల్లో బీసీ ఓటర్ల సంఖ్య అత్యధికంగా ఉండటంతో ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థుల విజయావకాశాలను నిర్ణయించడంలో ఈ వర్గం ఓట్లు కీలకంగా మారనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు, రిజర్వేషన్లు, గ్రామ స్థాయి రాజకీయాల్లో బీసీ ఓటర్ల పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది.

ఎస్సీల ఓటర్లు 1.14 లక్షలు

జిల్లాలో 1,14,121 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో వీరి వాటా 12.55 శాతం. పలు మండలాలు, గ్రామాల్లో ఎస్సీ ఓటర్లు గణనీయంగా ఉండటంతో స్థానిక ఎన్నికల్లో ఈ వర్గం ఓట్లు కూడా అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నాయి.

ఎస్టీలు 29,458 మంది

ఎస్టీ ఓటర్లు జిల్లాలో 29,458 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో వీరి వాటా 3.24 శాతం. సంఖ్యాపరంగా ఎస్సీ, బీసీలతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ.. ఎస్టీ ఓటర్లు కేంద్రీకృతంగా ఉన్న ప్రాంతాల్లో వారి ఓటు బ్యాంకు కీలకంగా మారనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు మినహా 2,73,331 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. వీరి వాటా 30.05 శాతం. బీసీల తర్వాత అత్యధికంగా ఉన్న ఈ వర్గం కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

రిజర్వేషన్లపై ఆసక్తి

ముసాయిదా ఓటర్ల జాబితాలో సామాజికవర్గాల వారీగా వెలువడిన గణాంకాలు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యంగా జిల్లాలో బీసీ ఓటర్లు సగానికి పైగా ఉండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఓటర్ల సామాజిక వర్గాల గణాంకాలు, స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్లు రెండూ ఒకటేనని భావించరాదు. తుది ఓటర్ల జాబితా, ప్రభుత్వ మార్గదర్శకాలు, రిజర్వేషన్ల ప్రక్రియ అనంతరమే ఎన్నికల సామాజిక సమీకరణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. 9.09 లక్షల ఓటర్లలో 4.92 లక్షలకుపైగా బీసీ ఓటర్లు ఉండటం గమనార్హం.



(c) eenadu

EENADU e Classifieds

AUTO
VEHICLES WANTED
తిరుపతి పట్టణము నందు ప్రముఖ సెల్ టవర్స్ కంపెనీకి Swift Dizre Sedan వాహనము yearly కాంట్రాక్ట్ క్రింద కావలయును. ✆ 81217 81779, 98661 21779.

BUSINESS SERVICES
BUSINESS OFFER
FRANCHISEE OFFER in all Districts for International Tour Packages & 3★ Hotel Property Memberships. Con: 73868 88119.

ప్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీ టీమ్ సంపాదన. ✆ 70132 03996.

హైవే హోటల్ గుడిపాల (మం)లో ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ నడుపుటకు లీజు ప్రాతిపదికన స్థలం లభించును. సెల్: 93984 57139.

ఎటువంటి పెట్టుబడి పెట్టకుండా మల్టీనేషనల్ కంపెనీలో 2-3 గం॥ పనిచేస్తూ మీ ఇంటి నుంచే ఆదాయం సంపాదించుకోవచ్చు. నారాయణ: 83319 58441.

కంప్యూటర్ జాబ్ వర్క్స్ నవలలు, గ్రంథాలు, థీసిస్ వర్క్స్, ప్రాజెక్ట్ వర్క్స్, ఆర్టికల్స్, గైడ్స్, రీడింగ్ బుక్స్, న్యూస్ మ్యాగజైన్స్, మల్టీకలర్ కవర్‌పేజెస్, బ్రోచర్స్, లోగోస్, పాంప్లెట్స్, కమర్షియల్ యాడ్స్ వంటి కంప్యూటర్ జాబ్ వర్క్స్ మీకు నచ్చిన డిజైన్ చేయగలము. 83090 73928, 94948 89525.

FINANCIAL SERVICES
లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్ని లోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 89619 20779.

PERSONAL CLASSIFIEDS
BIRTHDAY GREETINGS

PERSONAL INTEREST COURSES
MUSICAL INSTRUMENTS
వర్ష మ్యూజికల్స్: వయొలిన్, వీణ, గిటార్, తబలా... మొదలగు అన్ని రకములైన సంగీత వాయిద్యములు అమ్మబడును. తిరుపతి. ✆ 91608 24181, 93936 28455.

REAL ESTATE
GENERAL
URGENT SALE Annex Building 2nd Floor, Sreenidhi Residency, Sivajyothi Nagar, 2 BHK, 1425 sft. Cont: 93456 83456.

FLAT FOR SALE
GENERAL
39 LAKHS FLAT for Sale. Postal Colony, Tirupati. East Facing, New Construction. ready to occupy. Cont: 91777 71755.

తిరుచానూరు రోడ్డులోని పద్మావతి పురం, గాలి ముద్దుకృష్ణమ నాయుడు స్ట్రీట్‌లో టెంపుల్‌వ్యూ రెసిడెన్సీలో Flat No: 102, 1600 Sqft ఉత్తర ముఖం, 3 BHK అమ్మబడును. ధర 51 లక్షలు. డా॥ నారాయణ రాజు: 90521 60690, వాచ్‌మెన్ రాజమ్మ: 63095 85533.

HOUSE FOR SALE
GENERAL
31.5 ANKANAS 2 BHK House Ground Floor only Tuda Approved APSRTC Bus Stand 0.5 KM, Opp Hotel Bliss. Cell 95331 67510.

నాయుడుపేట 50 అం॥ దాబా, 4 షాపులు గల స్థలము ఆర్టీసీ బస్టాండ్ పక్కన, శ్రీకాళహస్తి రోడ్డు నాయుడుపేట అమ్మబడును. పి.పుల్లయ్య ✆ 83330 18949.

తిరుపతి, క్రైం పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉత్తర ముఖం 20,000 బాడుగ గల అతి తక్కువ ధరకు ఇల్లు అమ్మబడును. Cont: ✆ 92471 52500.

LAND FOR SALE
GENERAL
Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 98406 51404.

LAND FOR SALE
RAYALACHERUVU NEAR CK PALLI VILLAGE RAMACHANDRA PURAM MANDAL
4 ACRES LAND
Suitable for Agriculture and Farm Land. Water Facilities available.
Cell: 7207906072

శ్రీకాళహస్తి - పానగల్ రైల్వే స్టేషన్ ఆనుకుని 3 ఎకరాల స్థలం అమ్మకానికి కలదు. Cont: 99630 46149, 91775 83676.

PLOT FOR SALE
GENERAL
Cotton MILL Area, Plot West Face, 53X61= 89 Ankanas, 33 Feet Road with Approval, Upadhyaya Nagar, 11th Cross, Last Street, East Face 20X60= 34 Ankanas. Cont: 90142 26257.

TUDA aprvd 201.1 sq yrds, West facing Plot in Whitefield Venture, Thukivakam Village Renigunta Road, Tirupati. call 88863 84796.

Plot FOR Sale – Puttur NGO Colony లో 1800 Sft Residential Plot అమ్మకానికి కలదు. ధర: Rs.2,500/ Sft — Rs. 45 Lakhs. Contact: Bhaskar - 93467 79982.

తిరుపతి బస్టాండ్‌కి 1 KM రవీంద్రనగర్‌లోఇండ్ల మధ్యలో N & W 33 ft రోడ్ కార్నర్, 27.5 అం॥ ప్లాట్, బోర్‌వెల్, పంపుసెట్, కరెంట్, UDS & 5 ft కాంపౌండ్ వాల్, బ్యాంక్ లోన్, LRS అప్రూవల్ ఉన్న ప్లాట్ అమ్మబడును. అం॥ 3 లక్షలు. ✆ 90004 77767.

చిత్తూరు కాణిపాకం రోడ్డు సంతపేట Govt హైస్కూల్ Opp మెయిన్ రోడ్‌కు సౌత్ ఫేస్ గల 1,320 Sq Ft కమర్షియల్ Sq Ft రూ. 5,250/- ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్ 94907 05060.

చిత్తూరు, NTR మున్సిపల్ బస్టాండ్ దగ్గర (కార్నర్, తూర్పు ముఖం) 50x70 చ॥ అ॥ ప్లాటు అమ్మకానికి కలదు. ✆ Dr A. జనార్దన్ నాయుడు, 97031 37009.

హైవేకి ఆనుకొని చంద్రగిరి దగ్గర మరియు IIT దగ్గర ఎర్రచందనం చెట్లతో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు డైరెక్ట్ ఓనర్, ఫోన్: 95027 74175, 79959 92114.

తిరుపతి, గెస్ట్‌లైన్ హోటల్ దగ్గర సాయి విష్ణు-2, వెంకటరెడ్డికాలనీలో 33x55= 50 అం॥లు, 40 అడుగుల రోడ్డు, పడమర ముఖం, తుడా అప్రూవల్ కల్గిన ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 99083 24579.

LEASE/ RENT
GENERAL
తుమ్మలగుంట మెయిన్ రోడ్‌లో BVK Motla Towers లో 2500 Sq. Ft ను Commercial Purpose కోసం Rent కు ఇవ్వబడును. ✆ 94406 80818.

తిరుపతి రమాదేవి హాస్పిటల్‌కు ఎదురుగా కార్నర్ 4 అంతస్తుల 26x45 (32.5) అంక॥ 4000 SFT లతో అన్ని సదుపాయాలు గల బిల్డింగ్ హాస్పిటల్స్/ ల్యాబ్‌లకు అద్దె/ లీజులకు ఇవ్వబడును. ✆ 97045 00005.

AGRICULTURE LANDS
GENERAL
Nindra Mandal Village, Chittor District (AP) 8 Acres Agriculture Land with 2 Bores & Wells. 95000 32333.

TO LET
తిరుపతి భవాని నగర్, KFC ఎదురు వీధి ఓం సుపథం హాస్పిటల్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ హాస్పిటల్ / క్లినిక్ మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 98492 55026.

JOBS
We are Hiring Sales Executives & Showroom Counter/ Billing Executives. Qua: Any Degree, Exp: Min 2 Years in Automobile Industry, Work Location: Tirupati, Whatsapp no: 80080 94129.

WANTED ACCOUNTANT (Full Time) for Petrol Pump and Hotel with 3 years Tally Exp. (M/F) in Renigunta Road, TPT ✆ 93936 25836.

మా కంపెనీ నందు పనిచేయుటకు క్రింది వారు కావలెను. Accounts- 2 (Q: B.com.,) Marketing Executives- 4 (Q: Inter Pass/ Fail) Office Boy-1 (Q: 7th Class) ఆకర్షణీయమైన జీతం. LAASYA CHITS Pvt. Ltd., Flat No. 6-8-1191, NGOs Colony, Upstairs Federal Bank, TPT ✆ 97045 20027.

మా మెడికల్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఫ్లోర్ మేనేజర్స్, చెక్కర్స్, పిక్కర్స్, ఆఫీసు అసిస్టెంట్స్ (బాయ్స్) మరియు కంప్యూటర్ ఆపరేటర్లు షిఫ్టులవారిగా పనిచేయుటకు (ఉదయం 6 నుండి 2 వరకు, 2 నుండి రాత్రి 10 వరకు) అభ్యర్థులు వెంటనే కావలెను. ఇంగ్లీషు మీడియంలో చదివిన ఇంటర్, డిగ్రీ ఏదైననూ వారి అనుభవాన్ని బట్టి 14500 నుండి 25 వేల వరకు జీతం ఇవ్వబడును. పైన తెలిపిన పోస్టులన్నింటికీ పని సామర్థ్యం కలిగిన వ్యక్తులు వాక్ ఇన్ ఇంటర్వ్యూకి రావలెను. సెలెక్ట్ చేయబడిన వ్యక్తులు వెంటనే ఉద్యోగములో చేరవలెను. ఇట్లు శ్రీ వెంకటేశ్వర గెలాక్సీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ Pvt Ltd, Ex-కొండా కళ్యాణ మండపం, భూపాల్ హౌసింగ్ కాలనీ, కరకంబాడి రోడ్. 99497 60077, 0877 3507600.

ACCOUNTANT- 1 No (B.COM/ M.B.A) Purchase Executive- 1 No, (Any Degree) M/F, Exp: 0-3y|| Computer Proficiency Must Loc: Nagari. ✆ 73829 36829.

JP DENTAL, Dodda puram, Tirupathi BDS Full Time Doctor and ANM/ GNM/ Inter Assistants. ✆ 80099 45599.

WANTED HD Sales Officers for Eicher Commercial Vehicles Qual: Any Degree Con: 99894 89962 E mail: dsrinivasarao@hitechvecv.in

TEACHERS WANTED: English, Maths, Mother Teacher, Computer Teacher & PET. 90001 87159 Avilala, Tirupathi.

WANTED Mktg. Mgr. Executives & Telecaller for reputed Tourism & 3★ Hotel Membership Company. ✆ 73868 88119.

ప్రముఖ గ్యాస్ స్టౌవ్ చిమ్నీస్ షోరూం నందు పనిచేయుటకు అనుభవమున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. తిరుపతి. Contact: 99494 17341.

తిరుపతిలో ఇంటి పని వంట పని చేయుటకు 50 సంవత్సరాలు లోపు చదువుకున్న అమ్మాయి కావలెను. ✆ 98491 78263.

నంది పెస్ట్ కంట్రోల్ సర్వీస్-తిరుపతి నందు పనిచేయుటకు లేడీ ఆఫీస్ స్టాఫ్ కావలెను. Qul: ఇంటర్/ డిగ్రీ. కంప్యూటర్ అనుభవం కలవారు. సం॥ప్ర॥ 95055 55716.

తిరుపతి అర్బన్‌లో మా మెడికల్ ఏజెన్సీలో పని చేయుటకు డెలివరి /సేల్స్ మ్యాన్స్ కావలెను. 10/ ఇంటర్, ఫుల్ టైం, ఆకర్షణీయమైన జీతం. వివరాలకు 95530 74119/ 98480 27437.

పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం: 12,000 శ్రీ లక్ష్మి శ్రీనివాస పెట్రోల్ బంక్, శ్రీకాళహస్తి రోడ్డు, సంప్ర: 80747 37577.

మేనేజర్ కావలెను స్థానికులు 3+ ఏళ్ల అనుభవం, సిస్టమ్ నాలెడ్జ్, తమిళం, హిందీ ఫ్లూయెన్సీ తప్పనిసరి. Con: 86888 80433.

తిరుపతి శివజ్యోతినగర్‌లో ఇంటిలోనే ఉంటూ పనిచేయడానికి మహిళా పనిమనిషి కావలెను. జీతం, భోజనం, వసతి ఉంటుంది. ✆ 77098 91965.

హైవే హోటల్ శ్రీవల్లి భవన్, గుడిపాల మం॥లో పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్ cum సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & సప్లయర్స్ కావలెను. సెల్: 93984 57139.

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసిన వారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

తిరుపతిలో 3★ హోటల్ కొరకు Exp. మేనేజర్, ఫ్రంట్ ఆఫీస్ (M/F) టెలీకాలర్, అకౌంటెంట్, డ్రైవర్స్, వంట మనిషి, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 70752 56733.

తిరుపతిలో గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్, డ్రైవర్సు, లోడ్ చేయుటకు, సూపర్ వైజర్స్, గోడౌన్‌లో పనిచేయుటకు కావలెను. ✆ 90306 34635.

కొత్తగా ప్రారంభించు నర్సరీ, తిరుపతి, మంగళం నందు పనిచేయుటకు హార్టికల్చర్ చదివిన పర్సన్ కావలెను. నర్సరీ చూసుకునుటకు అనుభవంగల వాచ్‌మెన్ కావలెను. అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. 90638 71849.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 80967 70770/ 99856 01234.

ఉద్యోగ అవకాశాలు కనీస అర్హత 10th ఆపై. Age: 25 - 65Y జీ: 3,000 - 30,000 + ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. 95058 50438.

DRIVERS
ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో గూడ్స్ వాహనం నడుపుటకు డ్రైవర్లు కావలెను. సంప్ర: 96767 82106.

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజి & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజి, గైనకాలజి, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజి
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

NEURO
డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Strokes, ICU (24 Hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. 94944 03825.

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్ళు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

CARDIOLOGY
వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స
✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్
✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
✿ వెంటిలేటర్ సదుపాయం
✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & ఆడోలెసెంట్ కేర్ క్లినిక్
✿ పిల్లలు లేనివారికి చికిత్స
✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
✿ ల్యాపరోస్కొపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN
S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్ క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

DENTAL
మేఘన దంత వైద్యశాల 18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి.
అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో Dental Implants మరియు 10% రాయితీ ఇవ్వబడును.
TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ, APSRTC, యూనివర్శిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్
డా॥ ఎం.హేమాద్రి, MDS
0877-2248330 7893327036

DIAGNOSTIC
మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్: R&R కాలనీ, తిరుపతి. అన్నిరకాల మాస్టర్ హెల్త్ చెకప్స్, డయాబెటిక్ ప్యాకేజీస్, ECG, X- రే, అల్ట్రాసౌండ్, 2D ఇకో, బయాప్సి. ✆ 96661 38962.

GYNAECOLOGY
ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606 7337556382

HAIR CARE
సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

LAPROSCOPIC
డా॥ S.హరినాథరెడ్డి, M.S., ల్యాపరోస్కోపిక్ సర్జన్, డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ Cont: హర్షిత హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 98491 84990.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

నీట్ పీజీ పరీక్షకు భారీ బందోబస్తు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఆదివారం జరగనున్న నీట్ పీజీ పరీక్షకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ధీరజ్ తెలిపారు. జిల్లాలోని కురబలకోట మండలం అంగళ్లులో ఉన్న మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం, మదనపల్లె ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, రాయచోటిలోని సాయి భాస్కర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 8.30 గంటల తర్వాత ఎవరిని అనుమతించడం జరగదన్నారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాలకు 200 నుంచి 300 మీటర్ల దూరం వరకు 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. పేపర్ లీక్ వదంతులు సృష్టించిన, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జ్ఞానాన్ని పంచుకోవాలి: ఆర్జేడీ

గుర్రంకొండ, న్యూస్‌టుడే: క్లస్టర్ సమావేశాలు సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయులు పరస్పరం జ్ఞానాన్ని పంచుకోవాలని పాఠశాల విద్య కడప ఆర్జేడీ శామ్యూల్ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల(తెలుగు)లో గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల తెలుగు, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశాన్ని ఆర్జేడీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని, తమ నైపుణ్యాన్ని ఇతరులకు పంచడమే ఈ సమావేశాల ఉద్దేశమన్నారు. విద్యార్థులకు ఎలా బోధిస్తే త్వరగా నేర్చుకుంటారనే విషయాన్ని ఈ సమావేశాల్లో చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యావిధానంలో అనేక మార్పులొచ్చాయని, వాటిని ఆకళింపు చేసుకుని విద్యార్థి ఆధారిత విద్య అందజేయాలన్నారు. ఎంఈవో సురేంద్రబాబు, ఉపాధ్యాయులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/ శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "గౌడ/శెట్టి బలిజ" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 ఆగస్టు 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

NOTE: ఈ శ్రావణ మాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ■ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువమంది చూసుకునే అవకాశం) ■ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

భార్య గొంతుకోసి చంపిన కసాయి భర్త

దండామణి (పాతచిత్రం) నిందితుడు మధుకర్‌రెడ్డి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కట్టుకున్న భార్యను ఓ కసాయి భర్త కడతేర్చాడు. నేరాలతో జైలుకెళ్లిన అతను తిరిగి వచ్చిన తర్వాత అన్నీ వదిలేశానని అందరూ కలసి ఉందామనాడు. భార్య నమ్మకపోవడంతో అత్యంత పాశవికంగా కొడవలితో నరికి చంపా. ఈ సంఘటన మదనపల్లె మండలంలో శనివారం జరిగింది. తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీ దిగువపల్లెకు చెందిన మధుకర్‌రెడ్డికి బి.కొత్తకోట మండలం తుమ్మనగుంట పంచాయతీ బండమీద కొత్తపల్లెకు చెందిన శ్రీరాములరెడ్డి, అమరావతమ్మల కుమార్తె దండామణితో వివాహమైంది. వీరికి అమృతారెడ్డి, జశ్వంత్‌రెడ్డి పిల్లలు. 2013 నవంబరు 18న బెంగళూరులోని ఓ బ్యాంకు ఏటీఎంలో డబ్బు డ్రా చేసేందుకు వచ్చిన జ్యోతి ఉదయ్ అనే మహిళపై దాడిచేసి కత్తితో విచక్షణా రహితంగా పొడిచాడు. ఆమె వద్ద ఉన్న డబ్బు, బంగారంతో పరారయ్యాడు. ఈకేసులో 2016లో కర్ణాటక పోలీసులు అతని అరెస్టు చేయగా కోర్టు పదేళ్ల జైలుశిక్ష విధించింది. ఈనెల 14న జైలు నుంచి విడుదలైన మధు మదనపల్లెకు వచ్చి భార్య దండామణి

మృతురాలి తల్లి, కుటుంబ సభ్యులను విచారిస్తున్న డీఎస్పీ బుచ్చిరాజు, సీఐ కళా వెంకటరమణ

(38)తో కలసి ఉండేందుకు రాజీ ప్రయత్నాలు చేశాడు. దివ్యాంగుడైన బావమరిది మందలించడంతో అతని చేతిపై దాడి చేసి విరిచేశాడు. శనివారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో తన భార్యను అతను కొడవలితో మెడపై నరికి చంపేశాడు. బావమరిది వీరభద్రారెడ్డి (మృతురాలి సోదరుడు)కి ఫోన్ చేసి దండామణిని చంపేశానని చెప్పాడు. ఇంటికి వెళ్లే సమయానికే రక్తపు మడుగులో పడి ఉన్న కుమార్తెను చూసి అమరావతమ్మ మృతురాలి సోదరుడు కన్నీటి పర్యంతమయ్యారు. రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మదనపల్లె డీఎస్పీ బుచ్చిరాజు, రూరల్ సీఐ కళా వెంకటరమణ, ఎస్ఐ విష్ణునారాయణలు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడు మాట్లాడిన వాయిస్ రికార్డులు కూడా పోలీసులకు అందజేశారు.

మూడు బృందాల ఏర్పాటు

నిందితుడు మధుకర్‌రెడ్డిని పట్టుకునేందుకు మూడు బృందాలు ఏర్పాటు చేశామని డీఎస్పీ బుచ్చిరాజు వెల్లడించారు. నిందితుడిపై పలు కేసులు ఉన్నాయని త్వరగా పట్టుకుంటామని డీఎస్పీ వెల్లడించారు. తంబళ్లపల్లెకు చెందిన మధుకర్‌రెడ్డి 2006లో గ్రామంలో బాంబులు వేసి హత్య చేసిన కేసులో యావజ్జీవ శిక్ష పడి కడప జైలులో శిక్ష అనుభవిస్తూ 2011లో జైలు నుంచి తప్పించుకున్నాడు. అనంతరం బెంగళూరుకు వెళ్లిన అతను అక్కడ ఏటీఎంలో మహిళపై హత్యాయత్నం చేసి పరారయ్యాడు. ఇటీవల ఇంటికి తిరిగి వచ్చిన అతను తన భార్యను దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. ఇతనిపై పీలేరు, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో కూడా కేసులు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

జిల్లా జడ్జి అరుణసారికను సత్కరిస్తున్న కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు

కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక కోర్టును శనివారం జిల్లా జడ్జి అరుణసారిక సందర్శించారు. కార్యాలయ దస్త్రాలు, భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు ఆమెను సత్కరించారు. న్యాయమూర్తులు అరీఫా, కృష్ణవంశి, పరేష్‌కుమార్, ఏజీపీ సురేష్‌బాబు, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధురాలు దుర్మరణం పాలైన ఘటన మండలంలో శనివారం జరిగింది. బసినికొండ పంచాయతీ అగ్గిపెట్టెల కాలనీకి చెందిన షాహీనా (60) మదనపల్లె- చిత్తూరు మార్గంలో వేరుసెనగకాయలు వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆమె ఉదయాన్నే వ్యాపారం చేసుకునేందుకు బసినికొండ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబసభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

ముగ్గురి అరెస్టు

రాయచోటి, గాలివీడు, రామాపురం, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో రామాపురం మండలం నీలకంఠరావుపేటలో ఈ నెల తొమ్మిదో తేదీన భార్య.. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిందని, ఈ కేసులో నిందితులను అరెస్టు చేశామని డీఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. నీలకంఠరావుపేట గాండ్లపల్లెకు చెందిన రాగి బాలకృష్ణ(38).. భార్య చిన్నక్క(25)తో కలిసి జీవిస్తున్నారు. ఆమెకు రాయచోటి పట్టణం మాసాపేటకు చెందిన కడప రఫీ(35)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇది తెలుసుకున్న భర్త.. తరచూ ఆమెను వేధించేవాడు. ఎలాగైనా భర్తను వైదొలగించుకోవాలని

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ కృష్ణమోహన్, చిత్రంలో నిందితులు

భావించిన ఆమె.. ప్రియుడు రఫీతో కలిసి ఈ నెల 9వ తేదీ పొలం వద్ద ఉన్న బాలకృష్ణకు ఆహారంలో విషపు గుళికలు కలిపి ఇచ్చారు. అంతటితో ఆగక రఫీ, అతడి స్నేహితుడు నీలకంఠరావుపేటకు చెందిన గుడిపాటి నవీన్(24) సహాయంతో బాలకృష్ణ మెడకు వైరు బిగించి హత్య చేశారు. ఆపై మృతదేహాన్ని గోనె సంచిలో కట్టి స్కూటీలో గాలివీడు మండలంలోని బోడిరెడ్డిగారిపల్లి సమీప వ్యవసాయ బావిలో పడేశారు. శవం నీటిలో తేలియాడకుండా సంచికి రెండు పెద్దరాళ్లు కట్టి పడేశారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాలివీడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వంద సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించాం. శనివారం తమకున్న సమాచారం మేరకు హత్య జరిగిన స్థలంలోనే నిందితులు చిన్నక్క, రఫీ, నవీన్‌ను అరెస్టు చేశాం. వారినుంచి హత్యకు ఉపయోగించిన విద్యుత్తు వైరు, గోనె సంచి, స్కూటీ, 3 చరవాణులు స్వాధీనం చేసుకున్నామ'ని డీఎస్పీ వివరించారు. సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సైలు నరసింహారెడ్డి, శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. కేసును ఛేదించిన అధికారులు, సిబ్బందికి నగదు రివార్డు అందజేసి అభినందించారు.

రాఖీ కట్టించుకునేందుకు వచ్చి..

గుర్తుతెలియని వాహనం ఢీకొని కడపవాసి దుర్మరణం

నాగనిత్యేశ్వర (పాత చిత్రం)

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం-రాయచోటి ప్రధాన రహదారిలోని తూర్పుపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని కడప నగరానికి చెందిన పత్తి నాగనిత్యేశ్వర(42) దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కడప నగరం గాజుల వీధికి చెందిన నాగనిత్యేశ్వర ఓ వస్త్ర దుకాణంలో పనిచేసేవాడు. అతడి మేనత్త జ్యోతి, చిన్నాన్న కుమార్తె సుప్రియ చిన్నమండెం మండలంలోని బలిజపల్లెలో ఉంటున్నారు. రాఖీ పండగ సందర్భంగా రాఖీ కట్టించుకు నేందుకు చిన్నమండెం వెళ్తున్నానని ఇంటి దగ్గర చెప్పి శుక్రవారం బయల్దేరి వచ్చాడు. శనివారం తెల్లవారుజామున 5.30 గంటలకు తూర్పుపల్లి ఎస్సీ కాలనీ దగ్గర ప్రధాన రోడ్డుపై బస్సు దిగి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అతడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామని హెడ్‌కానిస్టేబుల్ దస్తగిరి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి LiFE Lifestyle for Environment

ప్రాంతీయ కార్యాలయం, కడప, డి.నెం.72/272-5-18, 1వ అంతస్తు, కర్నూలు- చిత్తూరు ఎన్‌హెచ్-40 రోడ్డు, వినాయకనగర్ సర్కిల్ దగ్గర, కడప, వై.యస్.ఆర్. జిల్లా- 516003.ఫోన్: 08562-244594, ఈమెయిల్: rokdp-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి ఇ.ఐ.ఎ. ప్రకటన ఎస్.ఒ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్ ప్రకారం,"మెస్సర్స్ ఫిగ్ ఎంటర్‌ప్రైజ్ ఎల్‌ఎల్‌పి" వారు, సర్వేనెం.428/5 (పాత సర్వేనెం.428/1), బూడిదవేడు(గ్రామం), వాల్మీకిపురం(మండలం), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.40 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో 2.45 హెక్టార్ల విస్తీర్ణంలో 4,227 m3/annum ల కలర్ గ్రానైట్ మైను ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించుట గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప జిల్లా వారు జారీ చేయు ప్రకటన.

ప్రతిపాదకుడు ఇచ్చిన ప్రాజెక్ట్ వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	మెస్సర్స్ ఫిగ్ ఎంటర్‌ప్రైజ్ ఎల్‌ఎల్‌పి, 2.45 హెక్టార్ల కలర్ గ్రానైట్ మైను, సర్వే నెం.428/5(పాత సర్వేనెం.428/1), బూడిదవేడు గ్రామం, వాల్మీకిపురం మండలం, అన్నమయ్య జిల్లా ఫోన్: 8667878442
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	సర్వేనెం.428/5 (పాతసర్వేనెం.428/1) బూడిదవేడు గ్రామం, వాల్మీకిపురం మండలం, అన్నమయ్య జిల్లా. మైను లీజు ఏరియా విస్తీర్ణం : 2.45 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబరు	శ్రీ ఆర్.సత్యదాస్, ఇ.నెం.8, 2వ వీధి, గణపతి కాలనీ, గోపాలపురం చెన్నై- 600086, తమిళనాడు, ఫోన్: 8667878442
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.40 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాలు	కలర్ గ్రానైట్ మైను
6. ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్	మెస్సర్స్ రైట్‌సోర్స్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాటు నెం.203, ఇ.నెం.5-36/203, ప్రశాంతినగర్, ఐడిఎ, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500072
7. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 30.09.2026 సమయం : మ.12.30 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత మైను స్థలం సమీపంలో సర్వేనెం.428/5 (పాత సర్వేనెం.428/1) బూడిదవేడు గ్రామం, వాల్మీకిపురం మండలం, అన్నమయ్య జిల్లా

8. ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ **EIA/EMP** రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచడమైనది.
- i. జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, మదనపల్లి, అన్నమయ్య జిల్లా
- ii. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, కడప, వై.యస్.ఆర్.కడప జిల్లా .
- iii. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, మదనపల్లి, అన్నమయ్య జిల్లా
- iv. MoEF & CC, GoI వారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
- v. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, క్షేత్రీయ కార్యాలయము, వి.ఆర్.కాలనీ, కర్నూలు.
- vi. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్.కడప జిల్లా.
- vii. తహసీల్దార్ వారి కార్యాలయము, వాల్మీకిపురం మండలం, అన్నమయ్య జిల్లా
- viii. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం, బూడిదవేడు గ్రామం, వాల్మీకిపురం మండలం, అన్నమయ్య జిల్లా

పైన తెలిపిన ప్రాజెక్ట్‌కు సంబంధించి పరిసర ప్రభావిత ప్రజలు ఏవైనా సూచనలు సలహాలు, అభిప్రాయాలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప, వైయస్.ఆర్. జిల్లా యొక్క సంతకం చేసిన అధికారి వారికి లిఖిత పూర్వకముగా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 రోజులలోపు పంపించవలెను మరియు పైన సూచించిన తేది మరియు ప్రదేశము వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో పాల్గొని కూడా తెలియజేయవచ్చును.

సం/-
పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్. జిల్లా

ప్రదేశం : కడప
తేది : 29.08.2026

రాయచోటి
• రాయచోటి • పీలేరు

ఓటు నమోదుకు నేడే చివరి అవకాశం: ఆర్డీవో

రాయచోటి, న్యూస్‌టుడే: కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ చివరి అవకాశమని ఆర్డీవో శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఈ ఏడాది జులై ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఎన్‌వీఎస్‌పీ పోర్టల్ లేదా ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అర్హులైన యువతీ, యువకులతో ఓటు నమోదు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు కలికమ్మ, కొలికమ్మలకు జలాభిషేకాలు

కలికిరి, న్యూస్‌టుడే: తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కమ్ముకొస్తున్న కరవు నుంచి ఉపశమనం కోసం వర్షాల కోసం సామూహిక ప్రార్థనలు చేయడానికి గ్రామపెద్దలు నిశ్చయించారు. కలికిరి పెద్దచెరువు పడమటి వైపు మొరవలో కొలువైన కలికమ్మ, కొలికమ్మలకు ఆదివారం జలాభిషేకాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు నాలుగు రోజుల నుంచి ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి బిందెడు నీరు, కొబ్బరికాయ, కర్పూరం తీసుకు రావాలని సూచించారు. యల్లమ్మ ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి చెరువు మొరవలోని కలికమ్మ, కొలికమ్మకు జాలాభిషేకం చేయాలని వారు కోరారు.

ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి భరత్‌కమల్

రామాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ భరత్‌కమల్ తెలిపారు. స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని చక్కగా చదవాలన్నారు. చిన్నవయసులోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని తదనుగుణంగా చదివి అటు పాఠశాల, ఇటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కష్టపడి చదివితే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఇందుకు నిరంతర సాధన ఎంతో అవసరమన్నారు. అనంతరం పాఠశాలలోని వంటశాల, గదులను పరిశీలించారు. భోజన వసతులు, ఇతర ఏర్పాట్లపై ఆరా తీశారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ పి.చిన్నప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వ్యాపారాల నిర్వహణపై అవగాహన అవసరం

పీలేరు, న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల యజమానులకు వారి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు అవగాహన ఉండాలని ట్రెడ్స్ డిప్యూటీ మేనేజరు టి.శివనాగు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వ్యాపారులకు ఏపీ ఎంఎస్ఎంఈ ట్రెడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో శివశంకర్, స్థానిక పారిశ్రామిక వేత్తలు, రాయలసీమ కోఆర్డినేటర్ శ్యామల దుర్గ పాల్గొన్నారు.

గేట్‌వాల్వ్ ఏర్పాటు చేయాలి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక గంగమ్మగుడి వీధి, కుమార్‌నగర్‌లో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. గతంలో ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గంగమ్మగుడి వీధి ప్రజలు వాపోతున్నారు. గంగమ్మగుడి వీధి(కొండ ప్రాంతం) మిట్ట ప్రాంతంలో ఉండటం, కుమార్‌నగర్ దిగువన ఉండటం, ఈ రెండింటికీ కలిపి ఒకే పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తుండటంతో సగం మందికి పైగా నీరు అందక తిప్పలు పడుతున్నారు. ఈ రెండు ప్రాంతాలకు మధ్య వాల్వ్ ఏర్పాటు చేస్తే నీటి ఇబ్బందులు తొలగుతాయని స్థానికులు రామచంద్ర, రవి, మోహన్, మల్లికార్జున, శ్రీరాములు పేర్కొన్నారు.

పట్టణ శుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులే కీలకం

పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ రమణారెడ్డి

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: చెత్త సేకరణ సక్రమంగా చేపట్టి పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో కీలక బాధ్యత కార్మికులదేనని కమిషనర్ రమణారెడ్డి స్పష్టం చేశారు. కొత్తపేట జగదాంబ సెంటర్, బోస్‌నగర్, మాసాపేటలో శనివారం ఆయన పర్యటించి కార్మికులతో మాట్లాడారు. చెత్త సేకరణ నిత్యం సక్రమంగా చేపట్టాలన్నారు. వారి అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఆపై ఆస్పత్రి ప్రాంగణం, మార్కెట్ యార్డులోని అన్న క్యాంటీన్‌లు పరిశీలించారు. క్యాంటీన్‌లో తనిఖీ చేసి ఎంత మంది భోజనం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆపై పురపాలక సంఘ సభాభవన్‌లో నిర్వహించిన సర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 625 మందికి అత్యధిక సంఖ్యలో ఓటర్లు అధికారుల ముందు హాజరై తమ ఓటు పదిలం చేసుకున్నారని కమిషనర్ పేర్కొన్నారు.

ప్లాస్టిక్ వినియోగిస్తే భారీ జరిమానా : ప్లాస్టిక్ రహిత పట్టణంగా రాయచోటిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాని కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. పురపాలక కార్యాలయ సభాభవన్‌లో ఆయన మాట్లాడారు. వారం రోజులుగా ప్లాస్టిక్ వినియోగించరాదని తాను, సిబ్బంది విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఎవరైనా ప్లాస్టిక్ వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు.

నీట్ పీజీకి పటిష్ఠ బందోబస్తు

రాయచోటి, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న నీట్ పీజీ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాయచోటిలో శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల, భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) కళాశాలలో ఈ కేంద్రాలు ఉన్నాయి. ఆర్డీవో శ్రీనివాస్, ఇతర అధికారులు ఆయా కేంద్రాల్లోని కంప్యూటర్ ల్యాబ్‌లు శనివారం పరిశీలించారు. నిఘానేత్రాల పర్యవేక్షణలో జరిగే పరీక్షలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయి కళాశాల వద్ద రాయచోటి గ్రామీణ సీఐ, పట్టణ ఎస్సై విష్ణువర్ధన్.. పరిశీలించారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో విద్యార్థులు చేరుకునేలా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉదయం 8.30 గంటల లోగా విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. 8.30 గంటల తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని, విద్యార్థులు జాగ్రత్తలు తీసుకుని ముందస్తుగా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు తెలియజేశారు.

గ్రానైట్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో అనుమతులు లేకుండా గ్రానైట్ తవ్వి అక్రమంగా తరలించే వారిపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఏడీ డి.వి.ఆర్.కుమార్ హెచ్చరించారు. జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణాపై 'ఈనాడు'లో ప్రచురితమైన 'కన్నేస్తే తోడుడే.. గ్రానైట్ తోలుడే' శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమల వారు అనుమతులు పొందిన దానికంటే ఎక్కువ విస్తీర్ణంలో తవ్వితే విజిలెన్స్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. ఇటీవల గ్రానైట్ అక్రమంగా తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకుని రూ.10.25 లక్షలు అపరాధ రుసుం విధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం కింద పనితీరు సూచికల సమగ్ర పర్యవేక్షణ, మూల్యాంకనం కోసం ప్రభుత్వం సవరించిన ప్రామాణిక నిర్వహణ విధానాలు జారీ చేసిందన్నారు. జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రానైట్‌కు 28,554 క్యూబిక్ మీటర్ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఈ లక్ష్యానికి సంబంధించి ఈ ఏడాది జులై నాటికి 20,477 క్యూబిక్ మీటర్లు సాధించామన్నారు. నిర్దేశించిన వార్షిక లక్ష్యంలో ఇప్పటికి 71.72 శాతం వృద్ధి సాధించామని ఆయన పేర్కొన్నారు.

ఈ వృథాకు అడ్డుకట్టపడేనా..?

పట్టణంలో పలుచోట్ల వెలిగల్లు నీటి పైపుల్లో ఏర్పడిన లీకులతో నీరు వృథాగా రోడ్లపై ప్రవహిస్తోంది. నీటి సరఫరా జరుగుతున్న సమయంలో చాలాచోట్ల లీకవుతోంది. గాలివీడు రోడ్డులోని పుష్పమి హోటల్ ఎదురుగా నీరు లీకై రోడ్డుపైకి వచ్చేస్తోంది. నిత్యం ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పురపాలక సంఘ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం**

నాటి భవనాలు.. నేడు శిథిలం

✦ మరమ్మతులు కరవు ✦ పొంచిఉన్న ప్రమాదం ✦ భయాందోళనలో స్థానికులు

శిథిలావస్థలో పాత జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల

న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

వందల ఏళ్ల నాటి భవనాలు నెమ్మదిగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.. బ్రిటిష్ కాలంలో నిర్మించిన కట్టడాలు శతాబ్ద కాలం ఎన్నో రకాల ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు ఉపయోగపడ్డాయి. . కాలం గడుస్తున్న కొద్దీ మరమ్మతులు చేపట్టక పోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి.. కొన్ని భవనాల్లో కార్యాలయాలు నడుస్తున్నా మరికొన్ని నిరుపయోగంగా మారాయి.

ఉరుస్తున్న భవనాలు..

బ్రిటిష్ కాలంలో నిర్మించిన భవనాల్లో నేటికీ పలు ప్రభుత్వ కార్యాలయాలు నడుస్తుంటే మరికొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వినియోగదారుల కోర్టులు నాటి బ్రిటిష్ హయాంలో నిర్మించిన భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో పలు భవనాల్లో నీరు ఉరుస్తోంది. దీంతో తాత్కాలికంగా మరమ్మతులు చేస్తూ వాటిలోనే కార్యాలయాలు కొనసాగిస్తున్నారు. భవనం ఎత్తుగా రాతి నిర్మాణం ఉండటంతో గది ఉష్ణోగ్రతలు చల్లగా ఉంటుంది. గాలి ఓవైపు నుంచి మరోవైపు వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటోంది. దీంతో పురాతన భవనాలు చాలా బాగున్నాయని పలువురు ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని భవనాలను మాత్రం పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి.

వందేళ్లకు పైనే..

శతాబ్దానికి పైగా బాలికోన్నత పాఠశాల నడిచిన భవనాన్ని 1915లో నిర్మించారు. ఎంతోమంది మహిళలను ప్రయోజకులను చేసిన ఈ పాఠశాల నేడు అత్యంత దుర్భర స్థితికి చేరింది. పదేళ్ల క్రితం ఈ బాలికోన్నత పాఠశాలకు ప్రభుత్వం నూతన భవనాలను కేటాయించింది. దీంతో అధికారులు.. ఆయా పాత భవనాన్ని పట్టించుకోవడం మానేశారు. ఫలితంగా ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. భవనంపై ఉన్న పెంకులు ఊడి పోవడం, దూలాలు ఎక్కడికక్కడ పడిపోతున్నాయి. భవనం మొత్తం చెత్తా చెదారంతో నిండిపోయి లోపలకు వెళ్లాలంటే భయం కలిగిస్తోంది. చెట్లు పడిపోయాయి. మట్టి కుప్పలతో అధ్వానంగా మారింది. ఇక్కడ బాలికోన్నత పాఠశాలతో పాటు ఐఈడీ పాఠశాల, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, బాలికల వసతిగృహాలు నడుస్తున్నాయి. పట్టణం నడిబొడ్డున అధిక స్థలం ఉండటం సహా శిథిలావస్థకు చేరుకుంటున్న ఈ భవనాన్ని వినియోగించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పార్కింగ్ కేంద్రంగా..

- రమణ, స్థానికుడు

అధికారులు పట్టించుకోక పోవడంతో పలువురు కార్లను ఇక్కడి చెట్ల కింద వదిలేసి వెళ్తున్నారు. ఆవరణలోనే వంటలు చేస్తుండటంతో పరిసరాలు మరింత అధ్వానంగా మారుతున్నాయి. భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి : 9703622242
పీలేరు : 8008574958
చిన్నమండెం: 9440170752

న్యూస్‌టుడే, గుర్రంకొండ: సమస్య: గుర్రంకొండ పంచాయతీ కార్యాలయ సమీప రహదారి వెంట చెత్తాచెదారం వేస్తున్నారు. **-ప్రయాణికుడు, రాయచోటి**
సమాధానం: వ్యర్థాలు తొలగించి అక్కడ వేయకుండా చూస్తాం. **-శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి**

కాలువ శుభ్రం

కలకడ చెరువుబండ వీధిలోని మురుగునీటి కాలువ అధ్వానంగా ఉన్న సమస్య శుక్రవారం ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి నాగరాజు సిబ్బందిచే శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. **-న్యూస్‌టుడే, కలకడ**

మురుగు తొలగింపు

శిబ్యాలలో నివాసాల నుంచి వచ్చే మురుగు రోడ్లపై నిలిచిన సమస్యపై ఈ నెల 26న 'రహదారి ఇలా.. అడుగేసేదెలా'.. శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు రహదారులపై మురుగు తొలగించారు. **-న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

పిచ్చిమొక్కల ఏరివేత

కలికిరి, న్యూస్‌టుడే: నర్రావాండ్లపల్లెకు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ట్యాంకు చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో శుభ్రత లోపించిన సమస్యపై ఈ నెల 28న 'ట్యాంకు ఇలా.. శుభ్రత ఎలా..? శీర్షికన 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఈవో అశోక్ సిబ్బందిచే ట్యాంకు చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు తొలగింపజేశారు.

పుస్తకాలు అందుకున్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

మంచి మార్కులు సాధించండి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: పదో తరగతిలో మంచి మార్కులు సాధించి గుర్రంకొండ జడ్పీ ఉన్నత పాఠశాల పేరు నలుదిక్కులా వ్యాపింపజేయాలని 1980లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆకాంక్షించారు. మాతృభాషా దినోత్సవం నేపథ్యంలో శనివారం వారు గురువులను సత్కరించారు. తమ గత అనుభవాలు ప్రస్తుత విద్యార్థులకు తెలియజేశారు. ఆంగ్లంపై పట్టు సాధించడానికి మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ ఏడాది సైతం పదో తరగతిలో మంచి మార్కులు సాధించడానికి అవసరమైన పుస్తకాలను అందజేస్తామని సమన్వయ కర్త సుంకర రెడ్డెప్ప చెప్పారు. పూర్వ విద్యార్థులు, న్యాయవాదులు అమరనాథరెడ్డి, రమణ, రామచంద్రరెడ్డి, నాగరాజు, అహమ్మద్ బాషా, మగ్బూల్, సత్యపాల్‌రెడ్డి, రెడ్డెపరెడ్డి, రమణ, మధు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

కరపత్రాలు చూపుతున్న తెదేపా నాయకులు

వాల్మీకిపురం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళి అన్నారు. ఎన్టీఆర్ కాలనీ, తరిగొండ రోడ్డు ప్రాంతాల్లో పార్టీ మండల అధ్యక్షుడు దాముదరెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రాచారి తదితరులతో కలిసి ఆయన శనివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజగోపాల్, మురళి, కేకేనాయుడు, రెడ్డి, ఖలందర్, సతీష్, నాగమురళి, జయ పాల్గొన్నారు.

వరి రైతులు ఆందోళన చెందొద్దు

వరి పైరు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వీస్తున్న బలమైన గాలులకు వరి పంట పనల చివరన ఎండిపోయాయని, దీనిపై రైతులు ఆందోళన చెందొద్దని కేవీకే శాస్త్రవేత్తలు తెలిపారు. శనివారం కలికిరి, వాల్మీకిపురం మండలాల్లో శాస్త్రవేత్తలు పర్యటించి వరి పొలాలు పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు చేశారు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున వరి పంటలకు ఆకు నల్లి ఆశించిందని, వర్షాలు కురిస్తే వాతావరణంలో తేమశాతం పెరిగి దీని ఉద్ధృతి తగ్గుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు సోమశేఖర్, పీరూసాహెబ్, మాధురి, శ్రీనివాసులు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో నినాదాలు చేస్తున్న వైద్యురాలు, సిబ్బంది

ఆడపిల్లలు జీవన నైపుణ్యాలు అలవరచుకోవాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆడపిల్లలు జీవన నైపుణ్యాలు అలవరచుకోవాలని తలపుల పీహెచ్‌సీ వైద్యురాలు గిరీషా కోరారు. మండలంలోని మేళ్లచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో 'బాలికల రక్షణ-అందరి బాధ్యత' అంశంపై అవగాహన కల్పించి ఆపై ర్యాలీ నిర్వహించారు. చెడు అభిప్రాయంతో ఆడబిడ్డలను తాకే క్రమంలో మంచి, చెడు స్పర్శలపై అంచనా వేసుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన తప్పక ఉండాలని, మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. డిప్యూటీ హెచ్ఈ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పీలేరు.. తెలుగు భాషా దినోత్సవ ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కేవీపల్లి: ఆదర్శ పాఠశాలలో పూజలో ప్రిన్సిపల్ శీనూనాయక్

గిడుగు.. తెలుగు భాషకు గొడుగు

పీలేరు, న్యూస్‌టుడే: గిడుగు రామమూర్తి పంతులు తెలుగు వ్యవహార భాషకు గొడుగు లాంటి వాడని ప్రముఖ కవి మురళీధర్‌రాజు అన్నారు. శనివారం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని పీలేరులో అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కవి మురళీధర్‌రాజును ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి సత్కరించారు. ఎంపీడీవో శివశంకర్, ఎంఈవోలు బాబునాయక్, పద్మావతి, ప్రత్యేక అధికారి యుగంధర్ పాల్గొన్నారు. **కంభంవారిపల్లి:** మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారు. విద్యార్థినుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ శీనూనాయక్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బాలాజీ, ఎంఈవోలు రెడ్డిబాషా, రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లె:** ఎంపీడీవో రెడ్డెయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వర్ల రమేష్ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. **గాలివీడు:** నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. **రాయచోటి గ్రామీణ:** ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రేఖ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో విద్యార్థులు తెలుగు కవుల వేషధారణలో అలరించారు. వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. **సంబేపల్లె:** ఆదర్శ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలు నిర్వహించారు. గిడుగు రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు అంజలి ఘటించారు. ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్, తెలుగు పండిట్ సుశీల, పీడీ షామీర్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలికిరి:** తెలుగు భాష ఆత్మగౌరవానికి ప్రతీకని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉషాశ్రీ అన్నారు. తెలుగు భాష, క్రీడా దినోత్సవాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గుల్జార్‌బేగం, సిబ్బంది పాల్గొన్నారు. కలికిరి బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం జయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కలికిరి బాలికోన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రాయచోటి గ్రామీణ: తెలుగు కవుల వేషధారణలో విద్యార్థులు

సంబేపల్లె: గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాల వద్ద అంజలి ఘటిస్తున్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు

వాల్మీకిపురం: క్రీడాకారుల మధ్య కేకుకోస్తున్న ప్రిన్సిపల్ వసుంధర

ధ్యాన్‌చంద్ సేవలు నిరుపమానం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: దేశానికి గొప్ప హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ అని, ఆయన క్రీడలకు ఎనలేని సేవలు అందించారని పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వసుంధర అన్నారు. జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేకు కోసి క్రీడాకారులకు పంచిపెట్టారు. క్రీడాకారులు ధ్యాన్‌చంద్ అడుగుజాడల్లో నడిచి లక్ష్యాలను నిర్దేశించుకుని విజయాలు సాధించి దేశానికి మంచిపేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, పీఈటీలు కిరణ్, ఉష, సీనియర్ క్రీడాకారులు సాయిభార్గవ్, హేమంత్, అంజిబాబు, దినేష్, సోమేశ్వర్, పవన్, బన్నీ, కార్తీక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాయచోటి:** క్రీడలతోనే విద్యార్థులకు శారీరక, మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల మైదానంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్‌సీసీ కో-ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, ఖాజా వోయిస్ ఖిర్నీ, పీడీ జబీవుల్లా, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **చిన్నమండెం:** మల్లూరు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను హెచ్ఎం రెడ్డెన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. గిడుగు రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. సీనియర్ ఉపాధ్యాయుడు రెడ్డిమునిసుధాకర్, తెలుగు ఉపాధ్యాయుడు నరేంద్ర, పీడీ రామచంద్ర, శ్రీనివాసులు ప్రసంగించారు. **గుర్రంకొండ:** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు స్థానిక తెదేపా నేత ఎస్ఎల్‌టీ బాబ్జాన్ సామగ్రి అందజేశారు. పీడీలు రెడ్డిశ్రావణి, పద్మలత పాల్గొన్నారు.

రాయచోటి: కుర్చీలాటలో బాలికలు

ఉపాధ్యాయుడికి రిమాండ్

పీలేరు గ్రామీణ: పోక్సో కేసు నమోదైన ఉపాధ్యాయుడు ఎర్రప్పను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని మేళ్లచెరువు పంచాయతీ చెన్నప్పగారిపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆయన చిన్నారులతో అసభ్యకరంగా వ్యవహరించిన సంగతి విదితమే. ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్న ఆయన్ను రిమాండ్‌కు పంపారు.

రీ సర్వేతో రైతులకు న్యాయం

గాలివీడు, న్యూస్‌టుడే: భూముల రీ సర్వేతో రైతులకు న్యాయం జరుగుతుందని జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శాంతారావు తెలిపారు. మండలంలోని తలముడిపి గ్రామంలో శనివారం రీ సర్వే పనులను ప్రారంభించారు. మహంకాళి ఆలయం వద్ద రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన సమస్యలైన మిగులు భూములు, సరిహద్దులు, హెచ్చుతగ్గులపై రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొర్లకుంట సరిహద్దులోని ఫారెస్టు, రెవెన్యూ శాఖల మధ్య వివాదాస్పద భూములను పరిశీలించారు. డిప్యూటీ సర్వేయర్ సోమశేఖర్, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, వీఆర్వో వెంకటయ్య రైతులు పాల్గొన్నారు.

రీ సర్వే పత్రాలు పరిశీలిస్తున్న జిల్లా సర్వేశాఖ ఏడీ శాంతారావు

శ్రావణం.. భక్తి పారవశ్యం

గాలివీడు: ప్రత్యేక అలంకరణలో ఉమామహేశ్వరస్వామి మూలవిరాట్

రాయచోటి, రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రావణ మూడో శనివారం నియోజకవర్గంలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. గాలివీడు రోడ్డులోని మాండవ్య నది ఒడ్డున ఉన్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో తెదేపా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట రామాలయం, శివరామాలయం, ఎస్ఎన్‌కాలనీ, మాసాపేటలోని ఆంజనేయస్వామి ఆలయం, పాత కలెక్టరేట్ వద్ద గుండాంజనేయ స్వామి, దిగువ అబ్బవరంలోని వీరబల్లి రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. దాతలు భక్తులకు అన్నదానం చేశారు. **గాలివీడు:** గండిమడుగు క్షేత్రంలో మూలవిరాట్ ఉమామహేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. సహజ మడుగులో పుణ్యస్నానాలు చేసి ఆలయ ప్రదర్శన అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పెద్దూరు లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం, తొగటపల్లె, గుట్టుమోటు, మల్లూరు క్రాస్, చాకిబండ గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలు నిర్వహించారు. దేవగుడిపల్లె శ్రీ మండెం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అభిషేకాలు చేశారు.

చిన్నమండెంలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న ఆంజనేయస్వామి

రాయచోటి: ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ఆలయంలో ప్రత్యేక పూజలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక బజారు వీధిలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం శ్రావణ మాస పూజలు నిర్వహించారు. స్వామివారిని అభిషేకం అనంతరం ప్రత్యేకంగా అలంకరించి స్వామివారిని భక్తులు దర్శన సౌకర్యం కల్పించారు. ప్రధాన అర్చకులు వశిష్ఠాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

CHANGE OF NAME

I, Gnanavathi spouse of M Devarajulu, resident of 19-70, Subedar Street, Punganur, Chittoor Dist., 517247, Andhra Pradesh, India have changed my Name from **Gnanavathi** to **C D Gnanavathi** vide Affidavit dated 29.08.2026 (Andhra Pradesh)

WANTED

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు క్రింది సిబ్బంది కావలెను.

- అకౌంటెంట్
- కంప్యూటర్ ఆపరేటర్ (స్త్రీలు)
- రిసెప్షనిస్ట్ (స్త్రీలు)
- పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (PRO)
- డ్రైవర్లు ▸ ఆఫీస్ బాయ్
- స్వీపర్ (స్త్రీలు)

ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నంబర్ : 98661 90886

పుంగనూరు రోడ్డు బైపాస్, వై-జంక్షన్, శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం వెనుక

చౌక దుకాణ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: చౌక దుకాణ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల చౌక దుకాణ డీలర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీలర్లు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హుసేన్ పీర్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో తొలిసారిగా డీలర్లు ప్రతి బస్తాను స్కాన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఇందులో భాగంగా నిత్యావసర వస్తువుల పంపిణీలో సమస్య తలెత్తుందన్నారు. అంతేగాక డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తి, సమయం వృథా కూడా అవుతుందన్నారు. సభ్యులు బయ్యారెడ్డి, మారెప్ప, ఆంజనేయరెడ్డి, కృష్ణారెడ్డి, వినోద్‌మూర్తి, సత్తార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ హుసేన్ పీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

ఘనంగా పుట్టినరోజు వేడుక

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా పట్టణ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్‌తేజ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం తెదేపా కార్యాలయం, మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కేకు కోసి పంచిపెట్టారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, విశ్వబ్రాహ్మణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణాచారి, ప్రభాకర్, ప్రణయ్, రామాంజులు, ఏఎంసీ ఛైర్మన్ జంగాల శివరామ్, వైస్‌ఛైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్లు సుబ్రహ్మణ్యంరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి తులసి, ఉర్దూ అకాడమీ వైస్‌ఛైర్మన్ పఠాన్‌ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

అరుణ్‌తేజకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

బస్సు నడపాలని డిమాండ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేశ్ ఆరోపించారు. జిల్లాలో విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడానికి బస్సుల కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఉందన్నారు. మంత్రి రాంప్రసాద్ సొంత జిల్లాలో ఈ పరిస్థితి రావడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. సరిపడా బస్సు సర్వీసులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు.

దరఖాస్తుల స్వీకరణకు 31 ఆఖరు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో 4వ విడత ప్రవేశాలకు ఈ నెల 31 చివరి తేదీ అని ప్రిన్సిపల్ సురేష్ కుమార్ శనివారం తెలిపారు. కోర్సులపై ఆసక్తి ఉన్నవారు విద్యార్హత ధ్రువపత్రాలతో ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

(c) eenadu

ఆసుపత్రి ఎదుట నినాదాలు చేస్తున్న నర్సింగ్ సిబ్బంది

డిమాండ్లు పరిష్కరించాలని ఆందోళన

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఆందోళనలు కొనసాగుతాయని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ నాయకులు, సభ్యులు అన్నారు. శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రి ఎదుట సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. వీరికి ఐటీయూసీ నాయకుడు కృష్ణమూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నాయకులు, సభ్యులు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఛాంపియన్‌షిప్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఇటీవల తిరుపతిలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో మదనపల్లె ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెందిన సిరివేలు నికిల్ అండర్-17 బాక్సింగ్ 66-70 కిలోల కేటగిరిలో ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల ఛైర్మన్లు అమృత, శ్రీదేవితో పాటు తల్లిదండ్రులు తెలిపారు. తనకు ఎవరూ కోచ్ లేరని యూట్యూబ్‌లో వచ్చే వీడియోలు చూసి సాధన చేశానని దాని ద్వారానే సిల్వర్ మెడల్ సాధించినట్లు నికిల్ తెలిపారు. సరైన కోచ్‌లు, మైదానాలు, లభిస్తే జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పతకం తెస్తానని విద్యార్థి అంటున్నాడు.

మాటలు కోటలు.. భవనాలకు బీటలు

పుంగనూరు, చౌడేపల్లె, రామసముద్రం, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రభుత్వ పాలన అందించడానికి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ భవనాలు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి భద్రత కరవైంది. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ఆ భవనాల పరిస్థితిలో మార్పు రావడం లేదు. రోజురోజుకూ బీటలు బారడం, పైపెచ్చులు ఊడుతున్నా ఎలాంటి మరమ్మతులు చేయలేదు.

వర్షాకాలం వస్తే ఈ భవనాలు జోరుగా ఉరుస్తున్నాయి. గతంలో పాలకుల ద్వారా, ఉన్నతాధికారుల ద్వారా మరమ్మతులకు, ప్రత్యామ్నాయ చర్యలకు ప్రతిపాదనలు పంపినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో విలువైన దస్త్రాలు నిల్వ ఉంచే, నిత్యం ప్రజలు, ఉద్యోగులతో ఉండే కార్యాలయాల్లో ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో

ఏ నిమిషానికి ఏమి జరుగునో..

నని ఉద్యోగులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ● పుంగనూరు పట్టణంలో ఏడీ, ఏవో కార్యాలయ భవనం శిథిలమైపోయింది. ఏడీ కార్యాలయం ఆత్మ, ఏవో కార్యాలయం వెలుగు భవనంలో నడుస్తున్నాయి.

పెచ్చులూడుతున్న పుంగనూరు వ్యవసాయశాఖ కార్యాలయం

మరమ్మతులకు నోచుకోక..

ఏవో కార్యాలయ భవనపై పెచ్చులు ఊడుతూ సిబ్బందిని, రైతులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఏ క్షణాన ఏ పక్క పెచ్చులు ఊడి తలపై పడతాయోనని రైతులు, కార్యాలయ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఇదే పరిస్థితి.

దుస్థితికి చేరిన చౌడేపల్లె పంచాయతీ భవనం

● మేజర్ గ్రామ పంచాయతీ అయినా చౌడేపల్లె పంచాయతీ భవనం మరమ్మతులకు నోచుకోక వదిలేశారు. తాత్కాలికంగా సచివాలయ భవనంలో కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఈ భవనం స్థితిపై ఉన్నతాధికారులకు నివేదించారు. ప్రస్తుతం ఆ భవనం వెనుక సచివాలయ భవనంలోనే సచివాలయ, గ్రామ పంచాయతీ సిబ్బంది విధులను నెట్టుకొస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

రామసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాల సమయంలో 17 క్వార్టర్స్ భవనాలు నిర్మించారు. మొదట వైద్యులు, సిబ్బంది, వాహనాల గదులను బాగానే వినియోగించుకున్నారు. తర్వాత మరమ్మతులకు రావడంతో సకాలంలో చేపట్టలేదు. దీంతో ఒకదాని తర్వాత ఒకటి పూర్తిగా దెబ్బతినడంతో ఉద్యోగులు ఖాళీ చేసేశారు. ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు తయారయ్యాయి. ఆవరణ చిన్న తరహా అడవిని తలపిస్తోంది. అధికారులు స్పందించాల్సి ఉంది.

నిరుపయోగంగా క్వార్టర్లు

ఘనంగా ఓనం సంబరాలు

సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యం చేస్తున్న విద్యార్థులు

కురబలకోట, మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో శనివారం ఛాన్స్‌లర్ ద్వారకనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు ఓనం పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆటలు ఆకట్టుకున్నాయి. పండగలు మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని ఆయన అన్నారు. ఓనం పండగ అంటే సమానత్వం, ఐకమత్యం, సంతోషాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ కమాల్‌బాషా, ఆర్ట్స్ అండ్ కల్చర్ సమన్వయకర్త ప్రదీప్‌కుమార్, సాక్ సమన్వయకర్త రెడ్డిహేమంత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పెద్దమండ్యం, : రాష్ట్ర స్థాయిలో జరిగే బాల్ బ్యాట్మింటన్ పోటీలకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం భాగ్యమ్మ తెలిపారు. శ్రీకాళహస్తిలో జరిగిన సబ్ జూనియర్ బాల్ బ్యాట్మింటన్ పోటీలకు సంబంధించి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సెప్టెంబరు 11, 12, 13 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గిడుగు రామమూర్తి పంతులు, కవుల చిత్రపటాలతో ఉపాధ్యాయులు ● కవుల వేషధారణలో విద్యార్థులు

గిడుగు రామమూర్తి పంతులును ఆదర్శంగా తీసుకోవాలి

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: తెలుగుభాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులును ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బ్రహ్మచారి, బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గిరిబాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో ప్రధానోపాధ్యాయుడు సాబ్‌జాన్ అన్నారు. శనివారం గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా విద్యా సంస్థల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగుభాష విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. **బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** పరాయి భాషల మోజులో పడి కన్నతల్లి లాంటి తెలుగును నిర్లక్ష్యం చేయవద్దని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక సుంకు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తెలుగుభాషపై వ్యాస రచన, వకృత్వ పోటీలను నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఆదర్శ విద్యాలయం, సుంకు కళాశాల ప్రిన్సిపాళ్లు లీషానందిని, ఎ.మంజునాథ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.కృష్ణారెడ్డిలతో పాటు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పుంగనూరు, న్యూస్‌టుడే గ్రామీణం:** తెలుగు భాషను సామాన్యులకు సులభంగా అర్థమయ్యే వ్యావహారిక భాషగా అభివృద్ధి చేయడంలో గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని ప్రొఫెసర్ గాంధీ వెంకటరెడ్డి తెలిపారు. **సదుం, న్యూస్‌టుడే:** తెలుగు భాషను కాపాడుకుందామని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జయసింహానాయుడు అన్నారు.

బి.కొత్తకోటలో తెలుగు తల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

తెదేపా నాయకుల సంబరాలు

సదుం, న్యూస్‌టుడే: పుంగనూరు నియోజకవర్గ తెదేపా బాధ్యుడిగా మధుసూదన్‌నాయుడు నియమితులైన సందర్భంగా శనివారం రాత్రి మండల తెదేపా నాయకులు సంబరాలు నిర్వహించారు. మండల తెదేపా నాయకులు వై. శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. **సోమల:** కందూరు బస్టాండులో మండల తెదేపా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు చేసుకొన్నారు. **పుంగనూరు:** మధుసూదననాయుడు నియామకంతో పార్టీ కేడర్‌లో నూతనోత్తేజం వస్తోందని తెదేపా సీనియర్ నాయకులు మధుసూదన రాయల్, మోహన్‌నాయుడు, సుబ్రమణ్యంరాజు అన్నారు.

గొడవలకు రౌడీషీటర్లు దూరంగా ఉండాలి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ములకలచెరువు సీఐ దస్తగిరి సూచించారు. శనివారం తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ ఉన్న కేసులను పరిష్కరించాలని ఎస్సై అనిల్‌కుమార్‌కు సూచించారు. రౌడీషీటర్లు గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్సై అనిల్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలు ధ్వంసం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: వ్యవసాయం కోసం అమర్చిన పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని పేర్కొంటూ సంపతికోట పంచాయతీ ముంతపోగులపల్లెకు చెందిన బాధిత రైతు కృష్ణమూర్తి తెలిపారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రెండేళ్ల కూటమి పాలనపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రచారం చేశారు. శనివారం పురపాలక సంఘం పరిధిలోని 23, 24 వార్డుల్లో నిర్వహించిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని తెలిపారు. పురపాలకసంఘం పరిధిలో సమస్యలు తన దృష్టికి వస్తే తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుని అభివృద్ధికి సహకరించాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి తులసి, మహిళా నాయకులు పులిమహాలక్ష్మి, రాధ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణాచారి, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ ఎన్.విద్యాసాగర్, రామ్మూర్తినాయుడు, నవీన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నాయకులు

సీటీఎం రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

పట్టణంలోని సీటీఎం రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని తెలుసుకున్న ఆయన శనివారం అక్కడికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. విస్తరణ పనులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా సహకరించాలని కోరారు. పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పురపాలకసంఘం కమిషనర్ ప్రమీల, ఎన్.విద్యాసాగర్, నందకుమార్, దేవతాసతీష్, శంకర్, మల్లికార్జుననాయుడు, ఖాజాహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సారూ.. బోరు మరమ్మతు చేయరూ!

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని వల్లిగట్ల పంచాయతీ బండకాడ ఎస్టీకాలనీ గిరిజనులకు నీరు సరఫరా అయ్యే బోరు మోటారు మరమ్మతుకు గురైంది. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మరమ్మతు చేయటానికి వచ్చి మోటారు, పైపు బయటకు తీసి అలాగే వదిలేశారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతు చేసేందుకు చొరవ తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

దాతకు సత్కారం

చౌడేపల్లె: వివిధ రకాలుగా ఆర్థికసాయం అందించే దాత బత్తలాపురానికి చెందిన వెంకటేష్‌ను శనివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో అంబేడ్కర్ భవన కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. విజయవాడలో ప్రభుత్వ ముద్రాణాలయంలో నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో ఈ సత్కారం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: సంఘాల్లో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బుక్ కీపింగ్ పక్కాగా నిర్వహించాలని డీఆర్‌డీఏ పీటీ నాగేశ్వరరావు సూచించారు. శనివారం మండలంలోని నారమాకులతాండలో సంఘ సభ్యులు నిర్వహిస్తున్న దస్త్రాలను, గ్రూపు పుస్తకాలను తనిఖీ చేశారు. నిధుల దుర్వినియోగం కాకుండా జాగ్రత్త పడాలని కోరారు.

కొండపై భక్తుల రద్దీ

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని గౌతిమ్మరాయస్వామి కొండలో వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దఎత్తున దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

అంగళ్లులో మానవహారం నిర్వహిస్తున్న కురబలకోట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ● క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో సీటీఎం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు ● వాలీబాల్‌లో గెలుపొందిన యర్రప్పగారిపల్లె టీంకు బహుమతులు ఇస్తున్న నాయకులు

క్రీడలతోనే ఆరోగ్యం.. మానసికోల్లాసం

వేడుకగా జాతీయ క్రీడా దినోత్సవం

మదనపల్లె విద్య, కురబలకోట, న్యూస్‌టుడే: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అంగళ్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, సీటీఎం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అంగళ్లు కూడలిలో మానవహారం నిర్వహించారు. శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను కరస్పాండెంట్ గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి అభినందించారు. **పుంగనూరు గ్రామీణం:** విద్యార్థులు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అన్నార్ ఆధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. **చౌడేపల్లె:** మండలంలోని పాఠశాలల్లో శనివారం తెలుగు భాష, క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. **పుంగనూరు గ్రామీణం:** త్రూ జాయ్ అండ్ ప్లే ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు సాధ్యమని ఉపాధ్యాయురాలు హేమలత అన్నారు. **నిమ్మనపల్లె:** యువకులు క్రీడలు ఆడడం వల్ల దేహాదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని ముష్టూరు మాజీ సర్పంచి చెంద్రాయుడు మండల క్రీడల యూత్ నాయకులు అన్నారు.

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: వాల్మీకిపురం- నిమ్మనపల్లె మార్గంలోని మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. నిమ్మనపల్లె నుంచి వాల్మీకిపురానికి వివిధ పనుల నిమిత్తం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. అలాంటి ఈ మార్గంలో ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనబడని మలుపులున్నాయి. వలసపల్లె, గుఱ్ఱెడ్డిగారిపల్లె వద్ద ప్రమాదకర మలుపులతో ఇప్పటికే కొందరు చనిపోగా మరికొందరు దివ్యాంగులుగా మారారు. అధికారులు స్పందించాల్సి ఉంది.

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

పుంగనూరు: ఎస్సీ, ఎస్టీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటి ఛైర్మన్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి నెలా నిర్వహించే కమిటి సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకావాలని, గుర్తించిన సమస్యలను పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

రాజనాల బండ తిరుణాలకు చాటింపు

చౌడేపల్లె: మండలంలోని రాజనాల బండ దేవాదేస్థానం తిరిగి దేవదాయ శాఖ పరిధిలోకి వచ్చింది. ఏటా శ్రావణ మాసంలో ఆలయం వద్ద నిర్వహించే తిరుణాలకు దేవదాయ శాఖ శనివారం సమావేశం నిర్వహించి సెప్టెంబరు 5, 6 తేదీల్లో ఉత్సవం నిర్వహించడానికి తీర్మానించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లెకు చెందిన నగేష్ రూ.లక్షతో లడ్డూ ప్రసాదాలు విక్రయించుకునే హక్కును పొందినట్లు ఈవో రమణ తెలిపారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

తంబళ్లపల్లె, ములకలచెరువు, : మోటర్ సైకిళ్లు చోరీలకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. వివరాలిలా.. తంబళ్లపల్లెకు చెందిన రాజ్‌కుమార్ తంబళ్లపల్లె, మదనపల్లె ప్రాంతాల్లో మోటర్ సైకిళ్లను చోరీకి పాల్పడేవాడన్నారు. శనివారం తంబళ్లపల్లె పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. 6మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

46 మందికి నియామక పత్రాలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఉద్యోగ మేళకు మంచి స్పందన లభించింది. రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధిసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 141మంది యువతీ,యువకులు హాజరయ్యారు. వీరి ప్రతిభ ఆధారం చేసుకుని 46మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా ప్లేస్‌మెంటు అధికారి ఆరీఫ్, సమన్వయకర్త రేవతి,కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.రాజేంద్రనాయక్, కళాశాల ప్లేస్‌మెంటు అధికారి మహబూబ్ బాషా, ఎంఈవో రెడ్డిశేఖర్, తెదేపా పోల్ మేనేజ్‌మెంటు నియోజకవర్గ సమన్వయకర్త కుడుం శ్రీనివాసులు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతుల సాయినాథ్, నాయకులు పాల్గొన్నారు.

ఏడుగురిపై కేసు.. మదనపల్లె: ఇంటి స్థలం విషయమై జరిగిన గొడవలో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విష్ణునారాయణ తెలిపారు. రాయునిచెరువు వడ్డిపల్లెలో స్థలం విషయమై ఇరువర్గాల వారు గొడవపడి కొట్టుకున్నారు. ఓ వర్గానికి చెందిన రెడ్డెప్ప, నరసింహులు, శివ, భరత్‌లపై, మరో వర్గానికి చెందిన శంకరయ్య, గంగులప్ప, వెంకటరమణపై దాడి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

హంద్రీనీవా ప్యాకేజీ పనుల పరిధి మార్పు

ఈనాడు, అనంతపురం: హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ఫేజ్-2 ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టులో ప్యాకేజీ నం.18 కింద ఉన్న కాలువ పరిధిని (463 కి.మీ. నుంచి 490 కి.మీ. వరకు) అనంతపురం విభాగానికి బదులుగా ఇకపై తిరుపతిలోని ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్, మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ సర్కిల్-03 నియంత్రణలోకి బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులిచ్చింది. ఈ ప్యాకేజీ పరిధిలో కాంక్రీట్ లైనింగ్ పనులు, పర్యవేక్షణ, సాంకేతిక అనుమతులు వంటి బాధ్యతలన్నీ కొత్త విభాగానికి అప్పగించారు. శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని ఈ ప్యాకేజీ పనుల వ్యయం రూ.1,323.75 కోట్లు. ప్రాధాన్యం ఉన్న ఈ పనులను నిర్దీత గడువులోగా పూర్తిచేయాలని నీటిపారుదల ఇంజినీర్ ఇన్ చీఫ్‌తో పాటు సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

మేము సైతం.. ప్రజాసేవలో..!

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఒకరు ప్రజలకు కనీస అవసరాలను తీరుస్తుంటే.. మరొకరు రైతు సంక్షేమమే లక్ష్యంగా సేవలందిస్తూ.. ఇంకొకరు మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. చదువుకునే రోజుల్లోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ఉన్నత విద్యనభ్యసించి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. తాము ఎంచుకున్న రంగాల్లో గెజిటెడ్ ర్యాంకు అధికారులుగా స్థిరపడి ప్రజలకు సేవలందిస్తున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా..

మదనపల్లె పురపాలక సంఘం కమిషనర్ **కె.ప్రమీల** పట్టణ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారు. 2013లో ఆమె కమిషనర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఆమె పలు పురపాలక సంఘాల్లో పనిచేసి ప్రజావసరాలను తీర్చడానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. తాగునీరు సరఫరా, వీధి దీపాలు నిర్వహణ, మెరుగైన పారిశుద్ధ్యం, రోడ్లు, కాలువలు నిర్మాణం వంటి వాటిని ప్రణాళికబద్ధంగా నిర్వహించి ప్రశంసలు అందుకుంటున్నారు. సెలక్షన్ గ్రేడ్ స్థాయి కలిగిన మదనపల్లె పురపాలక సంఘంలో స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాల నిర్వహణలో తనదైన ముద్ర వేసుకున్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను రైతులకు అందించారు. నెల్లూరుకు చెందిన **హరిప్రియ** ఎంఎస్సీ అగ్రికల్చర్ చదువుకున్నారు. 30 యేళ్ల క్రితం వ్యవసాయాధికారిణిగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె డిప్యుటేషన్‌పైన పలు ప్రభుత్వశాఖల్లో సేవలందించారు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని నేడు జిల్లా వ్యవసాయాధికారిణిగా పనిచేస్తున్నారు. పంట సాగులో రైతుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వంద శాతం అమలు చేయడం, పొలంబడి వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం వంటి వాటిని నిర్వహిస్తూ ఒక మహిళా అధికారిణిగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలు కావాలని..

మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి వారిని మహిళా సాధికారిత దిశగా నడిపించడానికి ఆమె నిరంతరం కృషి చేస్తున్నారు. జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ **లక్ష్మి** ఎంఏ పూర్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలో పరిపాలనాధికారిణిగా పనిచేస్తున్న ఆమె 2025లో మెప్మా పీడీగా బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని స్వయంసహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ, అందులోని సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి తనవంతు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన వన్‌ఫ్యామిటీ-వన్‌ఎంటర్‌ప్రైనర్ స్ఫూర్తితో జిల్లాలో 350 మంది మహిళలను బెస్ట్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా తయారు చేశారు.



(c) eenadu